ఉగ్రమూకలకు భారత్ దీటైన జవాబు...

కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ...

నార్త్ -మెయిన్‌లో

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శనివారం 10, మే 2025. 4 పేజీలు

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను

పకడ్బందీగా నిర్వహించాలి:డిఆర్వో

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు : జిల్లాలో ఈనెల 12 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూఅధికారి జె.ఉదయభాస్కర్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డిఆర్‌వో చాంబర్‌లో ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలపై సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల12 నుండి 20వ తేదీ వరకు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, అలాగే మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు రెండవ సంవత్సరం వారికి పరీక్షలు జరుగుతాయన్నారు.అలాగే ప్రాక్టికల్ పరీక్షలు ఈ నెల 28 నుండి జూన్ 1 వరకు నిర్వహిస్తామన్నారు. జిల్లాలొ ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి మొత్తం 24,835 మందివిద్యార్థులు హాజరవుతున్నారని, అందుకోసం మొత్తం 65 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా జరిగే విధంగా,అలాగే ప్రథమచికిత్స కేంద్రలను ఏర్పాటుచేయాలని సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలో తగినంత త్రాగు నీటి వసతి సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్దతగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునేలా బస్సులను నడపాలని సూచించారు. అదేవిధంగా పరీక్షల నిర్వహణకు అనువుగా కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ నెంబర్: 0861 - 2320312 ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఆర్ఐవో వర ప్రసాద్ రావు,జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి మధుబాబు,మున్సిపల్, విద్యుత్, వైద్య, ఆర్టిసి అధికారులు పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ పనిచేస్తుంది: సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-వరికుంటపాడు: రైతు సమస్యలు, ముఖ్యంగా పొలాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రతి మండలంలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థను ప్రారంభించినట్లు కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ, వరికుంటపాడు జడ్పిటిసి రావెళ్ళ నాగేంద్ర అన్నారు. శుక్రవారం వరికుంటపాడు ఎంపీడీవో కార్యాలయం నందు జరిగిన సమావేశంలో కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ మాట్లాడుతూ గ్రీవెన్స్ డే సందర్భంగా మండలంలో వివిధ కారణాలతో, వివిధ పొలాల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతుల నుంచి వారు అర్జీలు స్వీకరించడం జరిగింది. ముఖ్యంగా ఖాతా నంబర్లు తప్పు పడడం, సివిల్ తగాదాలు ఉండడం, అసైన్మెంట్ పొలాలకు అప్లై చేయడం, మ్యుటేషన్ జరగకపోవడం లాంటి వివిధ సమస్యలతో పలువురు రైతులు తమకు అర్జీలు ఇచ్చినట్లు వారు తెలిపారు. వీటన్నిటిపై సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని వారు తెలిపారు. ఇప్పటికిప్పుడు పరిష్కారం కానీ సమస్యలు ఉంటే ఒకటిన్నర నెల తర్వాత మరల ఇలాంటి సమావేశం జరుగుతామని వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రావెళ్ళ నాగేంద్ర, ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎస్సై ఎం రఘునాథ్, పలువురు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

అధికారులు, రైతులు సమన్వయంతో ముందుకు సాగాలి: సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:ఎక్కువ దిగుబడి కోసం ఆరుతడి పంటలకు ప్రాధాన్యమివ్వాలితోటపల్లి గూడూరు మండలం ముంగలదొరువు వద్ద కోడూరు కాలువలో మరమ్మతులను పరిశీలించిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిరైతులతో కలిసి పనుల పరిశీలన నాణ్యతతో చేయించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు అలాగేరెండో పంటకు సుమారు 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని ఐఏబీ సమావేశంలో తీర్మానించాంసర్వేపల్లి నియోజకవర్గంలో సుమారుఒక లక్ష ఎకరాల్లోపంటపెడతారని భావిస్తున్నాంసోమశిల జలాశయంలో ప్రస్తుతం 50 టీఎంసీల నీటి నిల్వ ఉంది. తాగునీటి అవసరాలు, డెడ్ స్టోరేజీ పోను 35 టీఎంసీలు నికరంగా ఉంటాయి. సర్వేపల్లి, కనిగిరి రిజర్వాయర్లలోనూ అదనంగా నీళు అందుబాటులో ఉన్నాయి. కొందరు రైతులు రెండో పంటసాగుకు ఆసక్తి చూపుతుండగా, మరికొందరు వేయమంటున్నారు. ఎవరు పంట పెట్టినా నీటిని పొదుపుగా వాడుకోవాలిఒక్క చుక్క నీటిని కూడా వృథా చేయవద్దు2023 రెండో పంట సీజన్ లో 1.05 లక్షల ఎకరాలకు 41 టీఎంసీల నీటిని వాడేశారువైసీపీ పాలనలో ఇరిగేషన్ పనులు చేయకుండానే చేసినట్లు చూపి వందల కోట్లు స్వాహా చేశారుసర్వేపల్లి నియోజకవర్గంలోనూ రూ.150 కోట్లకు పైగా కుంభకోణం జరిగిందికాలువలు రూపు కోల్పోవడంతోనే 1 టీఎంసీకి 10 వేల ఎకరాల్లో పంట పండించాల్సింది పోయి 1.05 లక్షల ఎకరాలకు 41 టీఎంసీలు ఖర్చు చేశారుగతంలో జిల్లాలో సాగునీటి కొరత ఏర్పడినప్పుడు అందరిని సమన్వయం చేసుకుని ఎకరాకు 16 వేల ఎకరాల్లో పంట పండించిన చరిత్ర మాది అన్నారు. వైసీపీ పాలన నాటి పరిస్థితులను మన ప్రభుత్వంలో పునరావృతం కానీయొద్దు కాలువలను బాగు పడుతున్నాయి. నీటిని పొదుపుగా వాడుకోవాలని రైతులను కోరుతున్నాఆరు తడులతో పంట దిగుబడి పెంచుకునే అంశాన్ని పరిశీలించాలని సూచిస్తునానన్నారు. సాగునీటి సంఘాల ప్రతినిధులు, అధికారులు, రైతులు సమన్వయంతో ముందుకు సాగాలి అని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు

పెంచలకోన క్షేత్రంలో బ్రహ్మోత్సవాలలో

వైభవంగా ధ్వజారోహణం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం లో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు వైభోగం గా ద్వజారోహణం ప్రత్యేక పూజలతో ప్రదానం అర్చకులు, పం డతుల అర్చకుల మంత్రోక్షణలతో మంగళ వాయిద్యాల నడుమ భక్తు ల గోవింద నామస్మరణలతో ద్వజా రోహణం ఘనంగా జరిగింది పెంచ లకోన బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవరోజు శుక్రవారం ధ్వజారోహణ కార్యక్రమం వైభవంగా జరిగింది. గరుత్మంతుడి చిత్ర పటానికి ప్రత్యేక పూజలు చేసి ఆలయంలో తిరుచ్చి క్షేత్రోత్సవం నిర్వహించారు. గరు త్మంతుడి ప్రతిమను ధ్వజస్తంభంపై ఎగురవేసి సకల దేవతలకూ ఆహ్వా నం పలికారు. ఈ సందర్భంగా కొడి ముద్ద ప్రసాదం కోసం మహిళలు పోటీపడ్డారు. తిరుచ్చి ఉత్సవం, సహస్ర దీపాలంకారసేవ, ఊంజల్ సేవ కార్యక్రమాలు నిర్వహించాక ఉత్సవ మూర్తులను విశేషంగా అలంకరించి తిరుచ్చిపై కొలువు దీర్చి

అన్నదాత సుఖీభవకు మార్గదర్శకాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: 2025- 26 సంవత్సరానికి గాను ప్రభుత్వం వారు అన్నదాత సుఖీభవ పథకానికి మార్గదర్శకాలు విడుదల చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి జ్యోత్స్నారాణి తెలిపారు. సంవత్సరానికి ఒక రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 14,000 కేంద్ర ప్రభుత్వం 6,000 చొప్పున మొత్తం 20,000 రూపాయలు సాగు ఖర్చుల కొరకు జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రైతు సేవ కేంద్రంలో దీనికి సంబంధించిన డేటా వెరిఫికేషన్ 20.5.25 వరకు ఆన్లైన్లో అన్నదాత సుఖీభవ పోర్టల్ లో రైతు సేవ కేంద్రం సహాయకులు నమోదు చేయడం జరుగుతోందని తెలిపారు. అన్నదాత సుఖీభవ స్కీము నందు ఒక సంస్థకు సంబంధించిన భూములు, రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు (జిల్లా పరిషత్ చైర్మన్ ,మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీస్ మొదలైన వారు) ఉద్యోగస్తులు ,రిటైర్ అయిన ఉద్యోగస్తులు, (పదివేలపైన పెన్షన్ తీసుకునేవారు)(4 వ తరగతి ఉద్యోగస్తులు తప్ప) ఆదాయపన్ను చెల్లించువారు, రిజిస్టర్ చేసుకుని ప్రాక్టీస్ చేస్తున్న వారు(వైద్యులు, ఇంజనీర్లు, న్యాయవాదులు, చార్టెడ్ అకౌంటెంట్స్, ఆర్కిటెక్ట్స్), నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ (హౌస్ సైట్స్) గా కన్వర్ట్ అయిన రైతుల భూములు (ఒకవేళ రెవెన్యూ రికార్డుల్లో అప్డేట్ అయినా కాకపోయినా) ఈ అన్నదాత సుఖీభవ స్కీమ్ కు అనర్హులని తెలిపారు.వ్యవసాయ,ఉద్యాన, సెరికల్చర్ లో సాగు భూమి వున్న ప్రతి రైతు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులు అవుతారని తెలిపారు.అగ్రో ఫారెస్ట్రీ(సరుగుడు, జమాయిల్,ఎర్ర చందనం పెంపకం) ఉన్న పొలాలు అన్నదాత సుఖీభవ పథకానికి అనర్హులు అవుతారన్నారు.. ఈ డేటా వెరిఫికేషన్ అనేది గ్రామస్థాయిలో వ్యవసాయ , రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో చేయడం జరుగుతుందన్నారు. ఈ డేటా వెరిఫికేషన్ తర్వాత ఆర్ టి జి ఎస్ పోర్టల్ లో డేటా రీ వాల్యు డేట్ అవుతుందని. ఫైనల్ లిస్ట్ మరల గ్రామస్థాయి రైతు సేవా కేంద్రం సహాయకులకు వస్తుందన్నరు . అనంతరం వారు ఫేషియల్ ఈ -కేవైసీ ద్వారా ఆయా రైతులను మరలా నమోదు చేసినట్లయితే వారు చివరకు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులవు తారని తెలిపారు. కావున ప్రతి రైతు తమ తమ ఆధార్ , భూమి వివరాలతో మీ పరిధిలోని రైతు సేవ కేంద్రం సహాయకులను కలిసి వివరాలను పరిశీలించుకోవాలని ఆమె శుక్రవారం తెలిపారు.

నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు చేపట్టాలి

విశాలాంధ్ర - ఉదయగిరి: స్థానిక ఎంపీడీవో కార్యాలయం పునర్ నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ చేపడుతున్న వేగవంతంగా పనులు పూర్తిచేయాలని పంచాయతీ రాజ్ డి.ఈ సిహెచ్. మణికుమార్ తెలిపారు. శుక్రవారం గుత్తేదారులు చేపడుతున్న నిర్మాణ పనులను ఎంపీడీసీ గొల్లపల్లి తిరుపతి తో కలిసి పరిశీలించి గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. అనంతరం నిర్మాణ పనులో నాణ్యతలో ఎటువంటి రాజీ పడే పరిస్థితి లేదని ప్రతి పనులను నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా ఉండేటట్లు నిర్మాణమును చేపట్టాలన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులు పూర్తి చేయాల న్నారు

వైభవంగా ధ్వజారోహణం

(మొదటి పేజీ తరువాయి) ఆలయంలో గిరి ప్రదక్షిణలు చేశారు. అలంకార మండపంలో ప్రత్యేక స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం పెంచల లక్ష్మీనృసింహుడు ఉభయ దేవేరులతో కలిసి శేషవాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వగా కోన వీధుల్లో క్షేత్రో త్సవం నిర్వహించారు. బ్రహ్మోత్స వాల్లో భాగంగా మూడవరోజు శని వారం నాడు ఉదయం 6 గంటలకు పూలంగిసేవ, 8 గంటలకు హంసవా హన సేవ, రాత్రి 10 గంటలకు బంగారు హనుమంత సేవ కార్యక్ర మాలను శాస్త్రోక్తంగా నిర్వహిస్తామ ని ఆలయ ఈవో పొరెడ్డి శ్రీనివాసు లు రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమా ల్లో ఉత్సవ కమిటీ ఛైర్మెన్ చెన్ను తిరుపాల్ రెడ్డి, ప్రధాన అర్చకులు సీతా రామయ్య స్వామి, పెంచల స్వామి, శశి స్వామి, కమిటీ సభ్యు లు పీర్ల సోమయ్య యాదవ్, వెంక టరామయ్య,హొజరత్ నాయుడు, తోట కిష్టయ్య, భార్గవరాం, నరసిం హారావు, సుగుణమ్మ,నరసింహులు, భాస్కర్ రెడ్డి, శివ నాగేశ్వరరావు, భాస్కర్ నాయుడు,నవ కృష్ణ చౌద రి,యోగేశ్వర్ రావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విఆర్ కళాశాల పూర్వ వైభవంతో పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య

మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:నెల్లూరు నగరంలో అట్టడుగున ఉన్న నిరుపేద కుటుంబాలను పి-4 విధానంలో భాగంగా దత్తత తీసుకుని, ఆ కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు కృషి చేయనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు.శుక్రవారం సాయంత్రం మంత్రి నారాయణ వి ఆర్ సి పాఠశాల పునర్నిర్మాణపనులను నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కమిషనర్ నందన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 20 లక్షల నిరుపేద కుటుంబాలను పి-4 విధానంలో బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సంకల్పం, స్ఫూర్తితో నెల్లూరు నగరంలో అట్టడుగున ఉన్న నిరుపేద కుటుంబాల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. నెల్లూరు నగరంలో బంగారు వ్యాపారులు, కార్పొరేట్ సంస్థలు, ఇతర ఉన్నత వర్గాల సహకారంతో ఒక్కొక్క ఉన్నత కుటుంబం ఒక్కొక్క నిరుపేద కుటుంబానికి తోడ్పాటు అందించి, ఆ కుటుంబం సమాజంలో ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తామన్నారు. తాను కూడా కొన్ని కుటుంబాలను పి4 విధానంలో దత్తత తీసుకుంటానని మంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో ఆర్థికంగా అభివృద్ధి చెంది ప్రథమ స్థానంలో ఉన్న 10 శాతం కుటుంబాలు అట్టడుగున ఉన్న 20శాతం కుటుంబాల అభివృద్ధికి చేయూత ఇవ్వడమే పి-4 ప్రధాన ఉద్దేశం గా మంత్రి వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వి ఆర్ స్కూల్ ను పునః ప్రారంభిస్తున్నామన్నారు. ఈ ఏడాది జూన్ 12 నుంచి అన్ని వసతులు సమకూర్చి పాఠశాలను ప్రారంభిస్తామని, తొలి విడతగా నర్సరీ నుంచి 9వ తరగతి వరకు, వచ్చే ఏడాది పదో తరగతి,ఆపై ఇంటర్ వరకుతరగతులుపెంచుకుంటూపోతామని చెప్పారు. నెల్లూరు నగర నడిబొడ్డులో మూడు షిఫ్టుల్లో 8 వేలకు పైగా విద్యార్థులు చదువుకున్న ప్రతిష్ఠాత్మక కాలేజీని గత ప్రభుత్వ నిర్వాహకులు నిర్వీర్యం చేశారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం విఆర్సి పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి నగరంలోని అనాథలు, పేదలు, నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేలా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. అన్ని పనులు అనుకున్న విధంగా పూర్తిచేసి జూన్ 12 పాఠశాలలు ప్రారంభించే నాటికి పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామన్నారు. మొదటి సంవత్సరంలో 1000 మంది పేదలకు అడ్మిషన్స్ కల్పిస్తామని, ఉచిత బస్సు, భోజన వసతితో పాటు సాయంకాలం ఆటపాటల అనంతరం స్నాక్స్ అందించి వారి ఇళ్ల వద్ద వదిలిపెడతామన్నారు. విఆర్సి సమీపంలో దగ్గరగా ఉన్న విద్యార్థులకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా సైకిళ్లు కూడా ఉచితంగా అందిస్తామని చెప్పారు. ఆ విధంగా వచ్చే విద్యా సంవత్సరం పేదల అడ్మిషన్లు రెండు వేలకు పెంచుతామన్నారు. అవసరమైతే 5000 వరకు కూడా విద్యార్థులు చేరేలా అవకాశం కల్పిస్తామన్నారు. విద్యార్థులఆటపాటలకు అనుకూలంగా గ్రౌండ్ లో ఉన్నటువంటిపాత శిథిలమైన భవనాలను తొలగించి మైదానాన్ని నిర్మించాలని ఆదేశించామన్నారు. కాలువ కట్టల మీద ఉండే అనాథలు, నిరుపేదలు, బీడీ కార్మికులు, ఇళ్లల్లో పని చేసుకునే వారి పిల్లలను సుమారు 750 మందిని గుర్తించామని, వీరందరికీ కూడా ఈ కళాశాలలో ప్రవేశాలు కల్పించి నిరుపేద బిడ్డల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తామన్నారు. ఇంకా నిరుపేదల కుటుంబాలు పిల్లలను గుర్తిస్తున్నారని, ఆ కుటుంబాల వివరాలు కూడా పూర్తిగా సేకరిస్తున్నామని మంత్రి చెప్పారు. ఈనెల 20వ తేదీలోగా అన్ని వివరాలు సేకరించి నిరుపేద బిడ్డలకు వి ఆర్ స్కూల్లో అడ్మిషన్స్ కల్పిస్తామని, పి-4 విధానంలో ఆ కుటుంబాలను దత్తత తీసుకొని వారికి చేయూతనిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడతామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

సారా రహిత జిల్లాగా నెల్లూరు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :నెల్లూరుజిల్లాను సారా రహిత జిల్లాగా జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రకటించారు. శుక్రవారం కలెక్టర్ వారి చాంబర్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లాలో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నాటుసారా నిర్మూలనకు చేపట్టిన చర్యలను ఎక్సైజ్ అధికారులు కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు నవోదయం 2.0 కార్యక్రమంలో జిల్లాలో నాటుసారా నిర్మూలనకు ప్రొహిబిషన్ ఎక్సైజ్శాఖ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలోని కావలి, బుచ్చిరెడ్డిపాలెం ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలోని రెండు మండలాల్లో మొత్తం ఐదు గ్రామాలను నాటుసారా గల గ్రామాలుగా గుర్తించి గత మూడునెలలుగా రెవెన్యూ, పంచాయతీరాజ్, అటవీ శాఖల సమన్వయంతో ఎక్సైజ్ అధికారులు నాటుసారా నివారణకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ గ్రామాల్లో అవగాహన కార్యక్ర మాలు ఎక్సైజ్ అధికారులు ముమ్మరంగా నిర్వహించారన్నారు. నాటుసారా వలన కలిగే అనర్థాలపై ప్రజలకు అర్థమయ్యేలా పోస్టర్లను రూపొందించి చైతన్యం కలిగించినట్లు చెప్పారు. జిల్లాలోని ఐదు గ్రామాలను విడతలవారీగా నాటుసారా రహిత గ్రామాలుగా, రెండు మండలాలను సారారహిత మండలాలుగా గ్రామ, మండలస్థాయిలో తీర్మానించినట్లు చెప్పారు. జిల్లాలో నాటుసారాపై ప్రస్తుత పరిస్థితిని సమీక్షించిన కలెక్టర్ నెల్లూరుజిల్లాను నాటుసారా రహిత జిల్లాగా ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఇక నుంచి జిల్లాలో ఎక్కడా కూడా నాటుసారా తయారీ, సరఫరా, అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుని పటిష్ట నిఘా కొనసాగించాలని ఎక్సైజ్ అధికారు లను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి సౌజన్య, డిప్యూటీ కమిషనర్ టి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎ శ్రీనివాసులునాయుడు, ఎక్సైజ్శాఖ సిబ్బందిపాల్గొన్నారు.

నగరంలో 4 ఏళ్ల లో 5వేల మందికి ఇళ్ల పట్టాలు: మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరంలో రాబోయే 4 ఏళ్ల లో కనీసం 5వేల మందికి ఇళ్ల పట్టాలు ఇప్పించడమే తన లక్ష్యమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. శుక్రవారం సాయంత్రం భగత్ సింగ్ కాలనీలో పర్యటించిన మంత్రి నారాయణకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అపరిష్కృతంగా ఉన్న పట్టాల సమస్యను పరిష్కరించిన మంత్రి నారాయణకు బ్రహ్మరథం పట్టి ,పూల వర్షం కురిపించారు. తమ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి ఇంటి పట్టాలకు క్యాబినెట్లో గ్రీన్ సిగ్నల్ ఇప్పించిన మంత్రికి ప్రతి గడపలోనూ మంగళ హారతులతో స్వాగతం పలికారు. భగత్ సింగ్ కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి మంత్రి నారాయణ పట్టాలు ఇస్తున్నామని శుభవార్త చెప్పారు1400 కుటుంబాలలో వెలుగులు నింపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుచేతుల మీదుగా త్వరలోనే భగత్ సింగ్ కాలనీవాసులకు పట్టాలు ఇప్పిస్తానని చెప్పారు. పేదకుటుంబంలో పుట్టిన తనకు చదువుతో పాటు సంస్కారాన్ని తన తల్లితండ్రులు నేర్పారని, పేదల కష్టాలు ,అవసరాలు నాకు తెలుసని మంత్రి నారాయణ అన్నారు. అందుకే వారికి అండగా నిలవాలని నిర్ణయం తీసుకొని ముందుకు సాగుతున్నానని చెప్పారు. మంత్రిగా 2014 - 19 లో పురిటిగడ్డ రుణం తీర్చుకోవాలని భావించి, 5200 కోట్లతో నెల్లూరు సిటీని అభివృద్ధి చేశానన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టేసిందన్నారు. ఎన్నికల ప్రచారంలో కాలనీ వాసులు సమస్యను తన దృష్టికి తీసుకొచ్చారని, శాశ్వత పట్టాలు ఇప్పిస్తాని ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు భేషజం లేకుండాపనిచేశానన్నారు.ఇరిగేషన్ ,రెవెన్యూ శాఖలను సమన్వయపరిచి పట్టాలకు మార్గం సుగమం చేశానని, పార్టీలతో పనిలేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ న్యాయం చేస్తానని భగత్ సింగ్ కాలనీవాసులకు మంత్రి భరోసా ఇచ్చారు. భగత్ సింగ్ కాలనీవాసుల సమస్యకు పరిష్కారం చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కిషోర్ వికాసంపై అవగాహన

విశాలాంధ్ర- ముత్తుకూరు: కిషోర్ వికాసం పై కిషోర్ బాలికలకు శుక్రవారం మండలంలోని పంటపాలెం ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని పంటపాలెం అంగన్వాడి కేంద్రం నందు శుక్రవారం నిర్వహించినట్టు సూపర్వైజర్ సుబ్బమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె కిషోర్ బాలికలతో, తల్లులతో ఆమె మాట్లాడుతూ కిషోర్ బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే బాల్య వివాహాలపై కూడా అవగాహన కల్పించాలన్నారు. అలాగే బాలికల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కిషోర్ బాలికలకు మహిళా చట్టాలపై అవగాహన అవసరమన్నారు. అలాగే ఈ వయసులో వారికి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై కూడా అవగాహన అవసరమన్నారు. 18 ఏళ్లు నిండకుండానే బాలికలకు వివాహం చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్న విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కిషోర్ బాలికలు పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం. శైలజ, అంగన్వాడి వర్కర్లు సృజన, పోలమ్మ, మంజుల, రూతు పాల్గొన్నారు.

సైనికుడు మురళి నాయక్ మృతి విషాదకరం

విశాలాంధ్ర- కొండాపురం: కొండాపురం మండల మాజీ యువత అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసరావు దేశ రక్షణలో ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ మృతి పట్ల టీడీపీ నాయకుడు జాగర్లమూడి శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ శాసనసభ నియోజక వర్గంలోని గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్, జమ్మూకాశ్మీర్‌లో పాకిస్థాన్ సైన్యం జరిపిన బాంబు దాడిలో వీరమరణం పొందారు.ఈ నేపథ్యంలో స్పందించిన జె. శ్రీనివాసరావు దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ మృతి అత్యంత విషాదకరమని, ఆయన త్యాగం చిరస్థాయిగా గుర్తింపు పొందుతుందన్నారు. అమరవీరుడిగా నిలిచిన మురళి నాయక్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతి సైనికుడి త్యాగం, దేశ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలుస్తుందని ఆయన అన్నారు మన కోసం బోర్డర్ ప్రాణాలకు తెగించి పోరాటం చేస్తున్న మన భారత్ ఆర్మీ కి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వుండాలని దేవుడికి ప్రార్థనలు చేయాలని మాట్లాడటం జరిగింది.

కిశోర బాలికలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు అంగన్వాడి కేంద్రంలో కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు సిడిపిఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తహీనత వ్యక్తిగత శుభ్రత బాల్య వివాహాలు చేయడం వలన వచ్చే సమస్యలు వాటిపై అవగాహన కల్పించారు. అదేవిధంగా చిన్న వయసులో పాలు ఇవ్వడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. పుట్టిన బిడ్డకు ఏ సమయంలో ఏ వ్యాక్సిన్ ఇవ్వాలని అవగాహన కల్పించాం అన్నారు. మనుబోలు సెక్టార్ సూపర్వైజర్ రమణమ్మ మహిళా పోలీస్ శ్రావ్యా అంగన్వాడీ కార్యకర్తలు: సుగుణ, శ్రీ లక్ష్మీ, మునెమ్మ, విజయ, సుజనా, నిర్మల ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరిన శివ

విశాలాంధ్ర- విడవలూరు: విడవలూరు మండలం అన్న రెడ్డి పాలెం గ్రామానికి చెందిన వైసిపి బీసీ మండల యువత అధ్యక్షులు ఉప్పాల శివకుమార్ శుక్రవారం ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక నాయకులు అచ్యుత్ రెడ్డి నాయకత్వంలో కొవ్వూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను పార్టీలకు అతీతంగా అమలుపరుస్తామని అదేవిధంగా రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

కూటమి ప్రభుత్వ పరిపాలన ఎమర్జెన్సీ సూచిస్తోంది

ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిమీడియా సమావేశంలో మాట్లాడుతూకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వరుస కుంభకోణాలకు పాల్పడుతుం దన్నారు. సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డిని నిర్బంధించి ఆయన ఇంట్లో పోలీసులు సోదాలు చేయడం దుర్మార్గమైన విషయం అన్నారు.పత్రికల్లో వార్తలు రాస్తే పత్రికల ఎడిటర్లను ఇలా దారుణంగా నిర్బంధించడం సరికాదన్నారు. ఇది ముమ్మాటికీ రాజకీయ కక్షఇలాంటి దారుణాలు చోటు చేసుకున్నప్పుడు ఈ సమాజం అసలు ఎక్కడికి పోతుందా అన్న ప్రశ్న తలెత్తుతుందన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతిని, దోపిడీలను పత్రికలు ఖండించకుండా ఇంకెవరు ఖండిస్తారో చెప్పాలని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు.. ఎమర్జెన్సీ రోజులను తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు అధికార పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ కూడా.. ప్రతిపక్ష పార్టీ నాయకులు, కార్యకర్తలు, వారి మద్దతుదారుకు సంబంధించిన ఇళ్ళ లో సోదాలు జరిపి.. ఎవరో ఒకరి చేత అబద్ధపు వాంగ్మూలం ఇప్పించిఅక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించడం మనందరం ఈరోజు చూస్తున్నామన్నారు. ఇలాంటి దుర్మార్గాలను చూస్తూ ప్రజలు కూడా ఈ రోజు సిగ్గుపడాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయని అన్నారు. మరో పక్క దేశంలో పెహల్గాం లాంటి ఘటనలతో అమాయకులైన భారతీయుల ప్రాణాలను.. ఉగ్రవాదులుబలిస్తూ దుర్మార్గానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్న అన్ని కుంభకోణాలు.మరెక్కడా చోటు చేసుకోవడం లేదన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో 2.49 పైసలకు విద్యుత్ కొనుగోలు చేస్తేటిడిపి నేతలు గగ్గోలు పెట్టారని.. మేము అధికారంలోకి వస్తే 1.99 పైసలకే విద్యుత్ కొనుగోలు చేస్తామని చెప్పి.. ఈనెల రెండవ తేదీ యాక్సిస్ పవర్ కంపెనీతో ఒప్పందం పెట్టుకుని4.60 పైసలకి యూనిట్ విద్యుత్తును కొనుగోలు చేయడాన్ని ప్రజలు చూస్తూ ముక్కును వేలేసుకుంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఈ మధ్యకాలంలో అతిపెద్ద కుంభకోణం ఉర్స కుంభకోణం. ఇందులో 3 వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలు పూర్తిగా అధోగతిపాలయ్యాయని మరోపక్క వ్యాపారులు.. వ్యాపారాలు లేక.. విలవిలలాడుతున్నారని అన్నారు. రాజకీయ నాయకుల పై కేసులు పెట్టడం వారిని జైలుకు పంపించడం.సర్వసాధారణంగా జరుగుతున్న విషయమైనప్పటికీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కూడా నిర్బంధించివారిపై తప్పుడు కేసులు బనాయించి వారిని జైల్లో పెట్టడం దుర్మార్గం అన్నారు. ఐపీఎస్ సీతారామాంజనేయులు విషయంలోఇది స్పష్టంగా కనిపిస్తుందనిఒక డీజీ ర్యాంకు కలిగిన అధికారిని ఈ విధంగాఎవరో చెప్పిన అబద్ధపు స్టేట్మెంట్ ఆధారంగాఆయన్ను అరెస్ట్ చేసి కేసులు పెట్టి జైల్లో వేయడం దుర్మార్గమన్నారు. ఈ విధంగా కేసులు పెట్టే సంస్కృతి అసలు ఇప్పుడైనా ఎక్కడైనా చూసామాకేవలం కూటమి ప్రభుత్వంలో మాత్రమే ఇలాంటి అన్యాయాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ మిథున్ రెడ్డి పై కూడా అక్రమ కేసు బనాయించి ఆయనకు ఈరోజు బెయిల్ రాకుండా చేశారని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం దారుణాలకు పాల్పడుతూ మీడియా గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తుందని చంద్రశేఖర్ రెడ్డి మండిపడ్డారు. ఇలాంటి దారుణాలు రాబోయే రోజుల్లో కూడా చోటు చేసుకుంటే భవిష్యత్తులో ప్రజలే రోడ్లపైకి వచ్చిఎదురు తిరిగి పోరాడే పరిస్థితి వస్తుందనికూటమి ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు.

శాస్త్రవేత్త బ్యాడ్జ్ ధరించండి - దరఖాస్తుకు నేడే ఆఖరు

విశాలాంధ్ర - కొండాపురం :: హైస్కూల్, ఇంటర్ విద్యార్థులకు కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ - సిఎస్ఐఆర్- అద్భుత అవకాశాన్ని కల్పిస్తోంది. ఫిబ్రవరిలో జరిగిన మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ విద్యార్థులు ఒకరోజు ప్రయోగశాలలో శాస్త్రవేత్తగా గడిపే అనుభూతిని పొందాలని విద్యార్థులకు సూచించారు. ఇది విద్యార్థులకు శాస్త్ర విజ్ఞానం పట్ల జిజ్ఞాస పెంచేందుకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. దీంతో సిఎస్ఐఆర్ మే 13 నుంచి 16 వరకు విద్యార్థులకు దేశవ్యాప్తంగా ఉన్న 37 శాస్త్ర ప్రయోగశాలలలో ఎంపిక చేసుకున్న ఒక దాన్ని సందర్శించే అవకాశాన్ని కల్పించింది. ఇందు కొరకు 6 నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులు ముందుగా సిఎస్ఐఆర్ జిజ్ఞాస వెబ్సైట్ నందు రిజిస్టర్ కావాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ తర్వాత 10 బహుళ ఐచ్ఛిక ప్రశ్నలకు జవాబులు ఇవ్వాల్సి ఉంటుంది. కనీసం 5 సరైన జవాబులు ఇస్తే వారికి ఐడెంటిటీ నెంబర్ జారీ చేస్తారు. వారు మే 13 నుంచి 16 వరకు ఎంపిక చేసుకున్న ల్యాబ్ సందర్శన, శాస్త్రవేత్తలతో మాట్లాడడం, చర్చలలో పాల్గొనడం ద్వారా ఒకరోజు శాస్త్రవేత్తగా గడపవచ్చు. అనంతరం వారికి సర్టిఫికెట్ కూడా అందజేస్తారు. రిజిస్ట్రేషన్ కు మే 10 చివరి తేది. సందర్శన ఖర్చులను విద్యార్థులే భరించాల్సి ఉంటుంది. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని ఒకరోజు శాస్త్రవేత్త బ్యాడ్జి ధరించాలని సీనియర్ గణిత ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

కూలీలకు వసతులు కల్పించండి:ఏపిడి

విశాలాంధ్ర- వలేటివారి పాలెం: ఉపాధిహామీ కూలీలకు నీరు,నీడ వంటి వసతులు కల్పించాలని కందుకూరు క్లస్టర్ ఏపీడీ బాబారావు ఫీల్డ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని బడేవారి పాలెం, అయ్యవారిపల్లి, పోలినేనిచెరువు పంచాయితీ లోని నాగిరెడ్డి పల్లి గ్రామాలలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను కందుకూరు క్లస్టర్ ఏపీడీ బాబూరావుపరిశీలించారు. పనిప్రదేశంలో పని చేస్తున్న కూలీల హాజరు పట్టికను పరిశీలించారు.పనులు జరుగుతున్న తీరును గురించి కూలీలను అడిగి తెలుసుకొని కూలీలకు తగు చూచనలు చేశారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం పై ఉపాధిహామీ కూలీలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ లు గద్దం నాగార్జున, కొండలరావు, ఫీల్డ్ అసిస్టెంట్ లునారాయణ,మాలకొండ్రాయుడు,చిరిపిరెడ్డి బ్రహ్మానంద పాల్గొన్నారు.

పత్రిక స్వేచ్ఛను హరించడం అమానుషం



విశాలాంధ్ర-మనుబోలు: పోలీస్ కేసులు, వేధింపులతో పత్రిక స్వేచ్ఛను హరించడం అమానుషమని జాప్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి పాశం ఏడుకొండలు, గూడూరు ప్రింట్ మీడియా అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు బాబు మోహన్ దాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటికి వెళ్లిన పోలీసులు తనిఖీల పేరుతో ఆయనను వేధించినందుకు నిరసనగా శుక్రవారం మనుబోలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు డిప్యూటీ తాహసిల్దార్ బషీర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నిజాలను జీర్ణించుకోలేని కొందరు ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో పోలీసులు మీడియా ప్రతినిధులను వేధించడం దుశ్చర్య అన్నారు. ఇటీవల నెల్లూరు జిల్లా కావలిలో మీడియా ప్రతినిధులపై అక్రమకేసులు పెట్టి వేధించడాన్ని తీవ్రంగా ముక్తకంఠంతో ఖండించారు.ఇకనైనా ప్రభుత్వం తీరు మార్చుకొని మీడియా స్వేచ్ఛను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలంపోటును ధిక్కరిస్తే అధోగతి పాలవుతారని హెచ్చరించారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు శ్రీధర్ రెడ్డి, జగదీష్, సుధాకర్, జైకర్, బాషా, రవి, శ్రీనివాసులు, సునీల్, సాయి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతారెడ్డి టిడిపిలో

విశాలాంధ్ర-విడవలూరు: సన్నిహితంగా ఉంటూ ఎంపిపదవులు కొనసాగారు. అనంతరం 2014 నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా మెలిగారు. అచ్యుతారెడ్డి టిడిపిలో చేయడంతో విడవలూరు మండలంలో వైఎస్ఆర్సిపి కి గట్టి దెబ్బ తగిలినట్టు అయింది.

సముద్ర తీర ప్రాంత భద్రతపై సమన్వయ సమావేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సముద్ర తీర ప్రాంత భద్రతపై ఆదానీకృష్ణపట్నం సీపోర్టు,ఏపీజెన్కో అధికారులతో సమన్వయ సమావేశం ఎస్పీ జి.కృష్ణకాంత్ నిర్వహించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, దేశ సరిహద్దుల్లో యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో తీర ప్రాంతాల్లో అప్రమత్తమై, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించుటకుఆదానీ కృష్ణపట్నం సీపోర్టు,ఏపీ జెన్కో అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, తీర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించిన యస్పి. ఆదానీ కృష్ణపట్నం సీపోర్ట్, ఏపీ జెన్కో భద్రతకు సంబంధించిన ప్రస్తుత భద్రతా ఏర్పాట్లు,సిబ్బంది యొక్క పనితీరు భవిష్యత్తులో తీసుకోవలసిన చర్యలపై సమగ్రంగా చర్చించారు.యుద్ధ ప్రభావం తీర ప్రాంతాలపై ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమై, ఆదానీ కృష్ణపట్నం సీపోర్టు, ఏపీ జెన్కో, మెరైన్ పోలీసుల సహకారంతో పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టడంతోపాటు, తీరప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసామని వెల్లడి.పోర్టు యొక్క భద్రతను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసు శాఖ భావిస్తోంది. జిల్లాలోనే పోర్టు ఒక ముఖ్యమైన ప్రాంతమని, పోర్టు యాజమాన్యం సమన్వయముతో భద్రతను పటిష్టంగా ఉంచాలని,అది పోలీసు శాఖ యొక్క ప్రధాన బాధ్యతని తెలిపారు.అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భద్రతా వ్యవస్థను మెరుగుపరచడం, ఇందులో సీసీటీవీ కెమెరాలు మరియు ఇతర నిఘా పరికరాల ఏర్పాటు చేసి, డ్రోన్స్, బాంబ్, డాగ్ స్క్వాడ్ లతో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తూ మరింత పటిష్టం చేయాలి. పోర్టు పరిసర ప్రాంతాల్లో నిఘా పెంచడం మరియు క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశాలు.పోర్టులోకి వచ్చే మరియు బయటకు వెళ్లే వాహనాలు మరియు వ్యక్తుల యొక్క తనిఖీని మరింత కట్టుదిట్టం చేయాలి.పోర్టు భద్రతా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, వారి సామర్థ్యాన్ని పెంచాలి. కోస్ట్ గార్డ్, ఇతర సంబంధిత భద్రతా సంస్థలతో సమన్వయంతో పనిచేయాలని ఆదేశాలు.పోర్టులో పనిచేసేశాశ్వత, కంట్రాక్టు ఉద్యోగులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం ద్వారా భద్రతా చర్యలను మరింత సమర్థవంతంగా ఉండాలి .లైట్ హౌస్, తీర ప్రాంతంలోని గ్రామాల్లోను మెరైన్ పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టి, తీరప్రాంత గ్రామస్థులను అప్రమత్తం చేయాలని ఆదేశాలు. సముద్రంలో చేపల వేటపై నిషేదంఉన్నందున మత్స్యకారులను వేటకు వెళ్ళవద్దని, తీర ప్రాంతంలో ఇతర ప్రాంతాల నుండి వచ్చే షిప్పులు, అనుమానస్పద వ్యక్తులు ఎదురు పడితే సమాచారాన్ని మెరైన్ లేదా స్థానిక పోలీసులకు అందిం చాలని సూచన.ప్రజలు కూడా పోర్టు యొక్కభద్రతకు సహకరిం చాలని, ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమన్వయ సమావేశంలో యస్పితో పాటు, ఎస్బీ,ఆదానీ కృష్ణ పట్నం సీపోర్టు,ఏపీ జెన్కో,స్థానిక పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఏఎంసీ మాజీ చైర్మన్ అచ్యుత రెడ్డి టిడిపిలో చేరిక

విశాలాంధ్ర- విడవలూరు: జిల్లా వైఎస్ఆర్సిపి రైతు సంఘం అధ్యక్షులు కోవూరు మాజీ ఏఎంసీ చైర్మన్ ఫోన్లో అచ్యుత రెడ్డి శుక్రవారం నెల్లూరులోని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నివాసంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. విడవలూరులోని ఆయన అనుచరులు అచ్యుత రెడ్డి నివాసం నుండి భారీ సంఖ్యలో ఆయన అనుచరువర్గంతో బైకులు ఆటోలలో ఊరేగింపుగా నెల్లూరు బయలుదేరారు. అచ్యుత రెడ్డి 2004లో అప్పటి ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డికి సన్నిహితంగా ఉంటూ ఏఎంసి పదవిలో కొనసాగారు .అనంతరం 2014 నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి నల్లబరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి అత్యంత సన్నిహితంగా మెలిగారు. అచ్యుత రెడ్డి టిడిపిలో చేరటంతో విడవలూరు మండలంలో దాదాపు వైఎస్ఆర్సిపి ఖాళీ అయినట్టు ప్రజలు గుసగుసలాడుతున్నారు.

గాలి చుట్టూ మనుబోలు రాజకీయం

నాయకులు కార్యకర్తలకు అండ -అభివృద్ధి సంక్షేమంపై ఫోకస్

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండల రాజకీయం ఏఎంసీ చైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి చుట్టూ తిరుగుతుంది. నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు ,ప్రభుత్వ కార్యాలయాల్లో తమ పనులను గాలి ద్వారానే పరిష్కారం చేసుకుంటున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. మండల వ్యాప్తంగా ఏ పని కావాలన్నా గాలి చెపితే సరే అనే మాట వినిపిస్తుంది, అయితే గాలి మాత్రం తన వద్దకు సాయం కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం తదితర సమస్యలపై ఆయన వెంటనే స్పందించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తున్నారు. అదేవిధంగా మనుబోలు మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎమ్మెల్యే సోమిరెడ్డి తో చర్చించి ఆయా గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేయాలో స్థానిక నాయకులతో చర్చించి నాయకులు కార్యకర్తలకు సైతం అండగా నిలుస్తున్నారు. దీంతో మండల ప్రజలు కూడా గాలి దగ్గరకు వెళితే సమస్యకు పరిష్కారానికి దారి దొరుకుతోందని పిడూరు పాలెంకు పరుగులు తీస్తున్నారు. ముఖ్యంగా రేషన్ కార్డ్ లేని వారికి రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, లేని వారికి ఆధార్ కార్డులు మంజూరు చేసే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభం రావడంతో ఆదిశగా అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులతో మాట్లాడి గాలి చర్యలు తీసుకుంటున్నారు.మరి ముఖ్యంగా ప్రతి పేదవాడికి సంక్షేమం అంది విధంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టడంతో ఆయన ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ పేదల సంక్షేమానికి గాలి పాటుపడుతున్నారు. ఏది ఏమైనా మండల వ్యాప్తంగా గతంలో ఎన్నడు లేని విధంగా గాలి పేరు పాపులర్ కావడం విశేషం.

నేడు ఎస్ సి కార్పొరేషన్ సబ్సిడీ లోన్లకు తుది గడువు

విశాలాంధ్ర- ఉదయగిరి: ఎస్ సి కార్పొరేషన్ సబ్సిడీ లోన్ కొరకు దరఖాస్తు దూది గడువు శనివారంతో ముగుస్తుందని స్థానిక ఎంపీడీవో తెలిపారు శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కార్పొరేషన్ రుణాలను అర్హులైన ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. శనివారం సాయంత్రంలోగా కంప్యూటర్ సెంటర్ లో సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా ముస్లిం మైనార్టీ లో సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులు తక్కువ మంది నమోదు చేసుకొని ఉన్నారని అర్హత కలిగిన ప్రతి ఒక్కరు రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

జన విజ్ఞాన అధ్యక్షులు వెంకటేశ్వర్లుకి ఘన సన్మానం

విశాలాంధ్ర-కావలి: కావలి రెడ్ క్రాస్ ప్రాంగణంలో రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు సర్. జాన్ హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా రెడ్ క్రాస్ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన సభ్యత నమోదులో భాగంగా కావలి పట్టణ జనజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అత్యధికంగా 93 సభ్యత్వాలు నమోదు చేసి లక్ష్యాన్ని సాధించినందుకు రెడ్ క్రాస్ అధ్యక్షులు కావలి ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ. రవికుమార్, కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డాకారపు. రవిప్రకాష్, డాక్టర్ ముక్తి ఎం.డి ఖలీల్ అహ్మద్, బచ్చు వీరాస్వామి చేతులమీదుగా ప్రతిభా పురస్కార్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కావలి పట్టణ రెడ్ క్రాస్ లో తాను కూడా ఒక లైఫ్ మెంబర్గా చేరి తనతో పాటు అనేకమంది మిత్రులను లైఫ్ మెంబర్స్గా చేర్చినందుకు సంతోషంగా ఉన్నదని సాధ్యమైనంత వరకు రెడ్ క్రాస్ కు సేవలు అందించగలనని, తనకు లభించిన ఈ సన్మానము రెడ్ క్రాస్ పట్ల మరింత బాధ్యతను గుర్తు చేస్తుందని, రెడ్ క్రాస్ బాధ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేసినారు.

ప్రధానమంత్రిసురక్ష మాతృ అభియాన్

గర్భవతులకు ఎంతగానో సహకరిస్తుంది

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: పీఎంఎస్ఎంఎ గర్భిణీకు ఎంతగానో ఉపయోగపడుతుందని పీఎంపీ సభ్యురాలు జె.రమాదేవి అన్నారు. శుక్రవారం, స్థానిక చంద్రమౌళి నగర్, మహాత్మాగాంధీ నగర్ యూపీహెచ్ సి నందు ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్ సందర్భంగా కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భవతుల రక్షణ కోసం, జాగ్రత్త కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగానో కృషిచేస్తున్నాయి అన్నారు. గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, గర్భస్థకాలంలో వారు తీసుకోవలసిన జాగ్రత్తలు, ముందస్తుగా 12 వారాల్లోపు ఆశ, ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడీ కార్యకర్త వద్ద నమోదు చేయించుకుని క్రమం తప్పకుండా రెండు మోతాదులు టిడి ఇంజక్షన్స్ వేయించుకోవాలన్నారు, గర్భస్థ కాలంలో ప్రతినెల వైద్యాధికారివద్దపరీక్షలు నిర్వహించుకోవాలని, గర్భస్థకాలంలో ఐరన్, పోలిక్ మాత్రలు 180, క్యాల్షియం మాత్రలు 180 మరియు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తద్వారా కచ్చితంగా హాస్పిటల్ లో కాన్పులు, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, జననీ సురక్ష యోజన తదితర కార్యక్రమాలు సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ కొండాపురం వెంకటేశ్వర్లు, డిఇఓ ముంజీర్, పి.హెచ్.పి జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, పి.హెచ్.పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, సూపర్వైజర్ రమణి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటూరి సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు: కేవలం తొమ్మిది నెలల కాలంలోనే కందుకూరు నియోజకవర్గంలోని 192 .మందికి వెనువెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పంపిణీ చేయడం ఒక చరిత్ర అని లబ్ధిదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే ఇంటూరి చొరవతో తమ ఆరోగ్యాలు కుదుటపడ్డాయని, అప్పుల బారిన పడకుండా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సత్వరమే అందించి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మమ్ములను ఆదుకున్నారని లబ్ధిదారులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. సగటున రమారమి నెలకు 21. మందికి సిఎంఆర్ఫ్. చెక్కులను అందజేసిన ఘనత ఎమ్మెల్యేకి దక్కుతుందని వారు ఈ సందర్భంగా కితాబిచ్చారు.

దేశ రక్షణ కోసం జవాన్ మురళి నాయక్ చేసిన

త్యాగం అమూల్యమైనది

విశాలాంధ్ర-కావలి: వారి ధైర్యం, స్వార్థరహిత సేవ ఎప్పటికీ మన గుండెల్లో నిలిచి ఉంటుంది. వారి బలిదానానికి మనం ఎప్పుడూ రుణపడి ఉంటాం.ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గడ్డంతాండ పంచాయతీ కల్లి తాండా గ్రామానికి చెందిన మురళి నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం.మురళి నాయక్ కుటుంబానికి అన్నివిధాలా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది.